

2 లో

## అట్టహాసంగా అన్నా జన్మదిన వేడుకలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 02 శనివారం సంపుటి : 29 సంచిక : 177

# అభివృద్ధి చేయడానికి రాజకీయాలు అవసరమా..?

- ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్
- మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయని కారణంగా సమావేశ బహిష్కరణ




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్ట్ 01): రాష్ట్ర రాజకీయాలలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధికి సైతం రాజకీయాలు వినియోగిస్తుందని ఇటువంటి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఏనాడూ చూడలేదని యర్రగొండపాలెం ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ భవనంలో సర్వ సభ్య సమావేశం జరిగింది. కార్యక్రమానికి ఇరు పార్టీలకు చెందిన ఆయా సర్పంచులు,ఎంపీటీసీల తో పాటు స్థానిక అధికార యంత్రాంగం సైతం పాల్గొంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం నిర్వహించాలంటే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అధికారులు సైతం స్పందించకపోవడం విశేషం అన్నారు. మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసేది కేవలం మండలంలో నెలకొని ఉన్న సమస్యలు తెలుసుకునడానికి వాటికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ద్వారా నిధులు మంజూరు చేసుకొని మండలాన్ని అభివృద్ధి

2 లో

రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా

## పంటలు సాగు చేయాలి

- ఏ డి ఏ బాలాజీ నాయక్



అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్ట్ 01): ఆత్మ సౌజన్యంతో మండల కేంద్రం తర్లుపాడు లో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి జోష్ణదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీనాయక్ పాల్గొన్నారు. ఏడిఏ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు పురుగు మందులను తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలని తెలియజేశారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి పి జోష్ణ దేవి మాట్లాడుతూ రైతులు భూమిలోని సేంద్రియ కర్బనాన్ని పెంచుకోవడం వలన భూసారం పెరుగుతుందని, భూమిలోనే సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది పంటకు కావలసిన పోషకాలను అందుబాటులోకి తీసుకొని వస్తుందని తెలియజేశారు. పశువుల ఎరువు, పచ్చిరొట్ట ఫైర్లు సాగు చేసి భూమిలో కలియుదునుట వలన భూసారాన్ని సేంద్రీయ కర్బనాన్ని పెంచుకోవచ్చని తెలియజేశారు.వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై అందిస్తున్న జనము, జీలుగ, పెల్లి పెసర ఫైర్లను రైతులు విధిగా సాగు చేసుకోవాలని సేంద్రియ కర్బనాన్ని భూసారాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఆత్మ బిటిఎం సిహెచ్ సురేఖ మాట్లాడుతూ

8 లో

## నిధులు ఎక్కడ.. అభివృద్ధి ఎలా సాధ్యం... ?

- కేంద్ర నిధులు రాష్ట్ర ప్రభుత్వం వాడితే పంచాయతీల అభివృద్ధి సాధ్యమేనా!?
- ఆవేదన వ్యక్తం చేసిన సర్పంచ్ లు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్ట్ 01): కేంద్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి విడుదల చేసిన నిధులను రాష్ట్రప్రభుత్వం వాడుకుంటే పంచాయతీల అభివృద్ధి సాధ్యమేనా అంటూ పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం వారు మాట్లాడుతూ 2024-2025 వ ఆర్థిక సంవత్సరమునకు గాను కేంద్ర ప్రభుత్వం 2 వ విడతగా 1129.00 కోట్ల రూపాయలను స్థానిక సంస్థలకు మంజూరుచేసి సుమారు 7 నెలలు పూర్తి కావస్తున్నా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీలకు జమ చేయలే దని వారు తెలిపారు .కానీ కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా సంక్షేమ పథకాలకు వినియోగించుకోని కాలయాపన చేయడం వలన పంచాయితీలు అభివృద్ధి పనులు చేసుకోలేక వెనుకబడి పోతున్నాయి అన్నారు.సకాలంలో పంచాయితీలకు నిధులను మంజూరు చేయకపోవడం వలన మౌలిక వసతులు అయిన త్రాగు నీరు,పారిశుధ్యం నిర్వహణకు సర్పంచులు తమ స్వంతఖర్చుతో పనులు చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ఏ కోశానా పట్టించుకోనడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.. ఏ ప్రభుత్వమైనా పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీలు అభివృద్ధి తమ లక్ష్యం అంటూ సంపద సృష్టిస్తామని హామీలిచ్చి అధికారం చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత కూటమీ ప్రభుత్వం పంచాయితీ వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేశాయని వారు ఆరోపించారు. చివరకు

2 లో

## అట్టహాసంగా అన్నా జన్మదిన వేడుకలు

**మొదటి పేజి తరువాయి ...**

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగష్టు 01): పట్టణం లోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తిరుమల వెంకన్న దర్శనానికి వెళ్ళడం వల్ల, పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అన్నా రాంబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో మార్కాపురం మండల వైకాపా అధ్యక్షుడు పోరెడ్డి చెంచిరెడ్డి, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, నాయకులు బట్టగిరి తిరుపతిరెడ్డి, నల్లబోతుల కొండయ్య, సలీం, సుబ్బారెడ్డి, సర్పంచులు, వార్డు మెంబర్లు, విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయడానికి రాజకీయాలు అవసరమా..?

**మొదటి పేజి తరువాయి ...**

చేసుకొనడానికి అని కానీ సమావేశం ఏర్పాటు చేయడానికి సైతం మండల అధికారులు కూడా హాజరు కావడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. గత సమావేశంలో 16 పనులకు తీర్మానాలు ఏర్పాటు చేసినిధులు మంజూరు చేయాలని ప్రతి ఒక్కరం కోరి ఉన్నామని కానీ కనీసం నిధులు కాదు కదా కూడా విదల్చకుండా స్థానికంగా ఉన్న కొందరు నాయకులు అధికారులు మండలం పై సీత కన్ను వేశారని ఆయన విమర్శించారు. ఏ ప్రభుత్వమైనా మండలాభివృద్ధికి కృషి చేయాలని అలా కాక వైఎస్ఆర్సిపి ఎంపీపీలు సర్పంచులు ఉన్న ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయకూడదంటూ స్థానికంగా ఉన్న కొందరు నాయకులు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు సైతం వెనుకంజ వేస్తున్నారని ఇటువంటి పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా లేదంటూ ఆయన తెలియజేశారు. పార్టీల మధ్య తారతమ్యాలు ఉన్న అభివృద్ధి చేయడం అధికారంలో ఉన్న ప్రభుత్వ లక్ష్యమని కానీ అలా కాక వైసిపి సర్పంచులు ఎంపీపీలు ఉన్న ప్రాంతాలలో అభివృద్ధికి ఆటంకాలు కలిగించాలని నిధులు మంజూరు చేయవద్దంటూ స్థానిక ఇన్చార్జి చెప్పటం అందుకు అనుగుణంగా అధికారులు సైతం ఆదేశాలు జారీ చేయడం ప్రజలంతా చూస్తున్నారని భవిష్యత్తులో వారికి ప్రజలే బుద్ధి చెప్తారు అంటూ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, సర్పంచులు రామావత్ అరుణబాయి, కర్నాటి వెంకటేశ్వర రెడ్డి ,ఏ కుల జయమ్మ ముసలారెడ్డి తదితరుల తోపాటు మండలానికి చెందిన సర్పంచులు పాల్గొన్నామండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయని కారణంగా సమావేశాన్ని బాయ్కాట్ చేస్తున్నట్లు వారు వివరించారు



## కానిస్టేబుల్ ఫలితాలలో మెరిసిన మీర్జేపేట విద్యార్థి

అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్1): మండలంలోని మీర్జేపేట గ్రామానికి చెందిన కొలిపెర బ్రాహ్మయ్య అనే విద్యార్థి ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్ మెంట్ ద్వారా వెలుబడిన ఫలితాలలో ప్రకాశం జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## నిధులు ఎక్కడ.. అభివృద్ధి ఎలా సాధ్యం... ?

**మొదటి పేజి తరువాయి ...**

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సైతం వారి సొంత అవసరాలకు వినియోగించుకొని పంచాయతీలను భ్రష్టు పట్టించాయంటూ వారు అన్నారు.. గడిచిన ఏడు నెలల కాలంగా ఏవో ఒక్క పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం విడుదలచేసిన నిధులను మంజూరు చేయలేదంటే రాష్ట్రంపై కూటమి ప్రభుత్వానికి ఉన్న ఆపేక్ష ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని వారు తెలియజేశారు. కొసమెరుపు ఏమిటంటే రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి సర్పంచులు ఉన్న పంచాయతీలలో నిధులు ఖర్చు కాకుండా అడ్డుకున్న కూటమి నాయకులు పంచాయతీ నిధులు సక్రమంగా వినియోగించలేదని అందుకే తాము పంచాయతీలకు నిధులు విడుదల చేయలేదంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పటం కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు.పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో ప్రతిపంచాయతీల ప్రతి సర్పంచ్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాగు నీరు,వీధి దీపాలు, బ్లీచింగ్ ముఖ్యంగా పంచాయతీ కార్మికుల సైతం నిధులు ఇవ్వలేని పరిస్థితిలో పంచాయతీ సర్పంచ్ లు ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని ప్రభుత్వం స్పందించి త్వరితగతిన 15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసి పంచాయతీల అభివృద్ధికి తోడ్పడవలసినదిగా యర్రగొండపాలెం సర్పంచుల సంఘం అధ్యక్షులు మొగుళ్లపల్లి సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వర రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం సర్పంచ్ రామావత్ అరుణ బాయి, మిల్లంపల్లి సర్పంచ్ ఏకుల జయమ్మ, గురిజేపల్లి సర్పంచ్ పల్లెపోగు జ్యోతి, గులోళ్ళవిడిపి సర్పంచ్ పోలేబోయిన పద్మ, నాయుడు పాలెం సర్పంచ్ ఆవుల నారాయనమ్మ, చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి కోరారు.

## అధికారులతో కలిసి నూతన పింఛన్ పంపిణీ చేసిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అబ్రహం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్టు1):మార్కాపురం మండలం చింతగుంట్ల గ్రామంలో నూతనంగా మంజూరైన వితంతువు పింఛన్ ను సచివాలయ అధికారులతో కలిసి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మాకం అబ్రహం పంపిణీ చేశారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.అందులో భాగంగా పింఛన్ పొందుతూ భర్త మరణించిన వితంతువులకు కూటమి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్ అందించి వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని టిడిపి నేత అబ్రహం అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## 33 వ వార్డులో పెన్షన్ పంపిణీ



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్టు1):కూటమి ప్రభుత్వం నందు మన ముఖ్యమంత్రి నారా చంద్రబునాయుడు ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణం నందు 33 వ వార్డు నందు మన మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సూచనలన మేరకు 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ మన ఎమ్మెల్యే తండ్రి అయినటువంటి కందుల పెద్ద నారాయణ రెడ్డి చేతులమీదుగా ఆగస్ట్ 1 వ తారీకున నాలుగు కొత్త పింఛను (మూడు వితంతు పెన్షన్లు, ఒక సి కే డి యు)పంపిణి చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు చలువాది వెంకటేశ్వర్లు చౌదరి వెంకటేశ్వర్లు,సాదుల యోగిరెడ్డి,డి మస్తాన్, సచివాలయం ఉద్యోగులు అందరుపెన్షన్ పంపిణీ లో పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారం జయప్రదం చేయండి

## - మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు1): మన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆశీస్సులతో ఆగస్ట్ 4 న గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో నేను, చైర్మన్ గా మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ లు ప్రమాణ స్వీకారం చేయబోతున్నామనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్ కోరారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ఇన్చార్జి మినిస్టర్ ఆనం రామ నారాయణ రెడ్డి,మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి కుమార్, మనజిల్లా శాసనసభ్యులు అందరూ పాల్గొంటారని కావున ఈ కార్యక్రమంలో మీరందరూ పాల్గొని మీ అందరి ఆశీస్సులు తెలియజేయాలని కోరారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే అన్నా పుట్టిన రోజు వేడుకలు



అగ్ని న్యూస్,గిద్దలూరు(ఆగస్ట్ 01): మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజక వర్గ వైయస్సార్సీపీ ఇంచార్జిగా సేవలందిస్తున్న అన్నా రాంబాబు జన్మదినాన్ని గిద్దలూరులో అభిమానులు అట్టహాసంగా జరిపారు. స్థానిక విహారి హెూటల్ నందు అన్నా రాంబాబు జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేసి అన్నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వివిద విధాలైన సేవా కార్యక్రమాలతో, నాయకుడి పట్ల తమ ప్రేమనుప్రజలు చాటుకున్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



# కానిస్టేబుల్ ఫలితాలలో మెరిసిన దూర్చింతల తాండ యువకుడు

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు1): మండలంలోని తూర్చింతల తాండ గ్రామానికి చెందిన బుక్కె రాజశేఖర్ నాయక్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్ మెంట్ లో వెలుబడిన ఫలితాలలో ప్రకాశం జిల్లా స్థాయిలో ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా తాండ వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# దుత్తా బాల ఈశ్వరయ్యను సన్మానించిన బలిజ సంఘం నాయకులు



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్1): పట్టణంలోని బలిజ సేవా సంఘం భవనంలో శుక్రవారం బలిజ సేవా సంఘం నాయకులు కార్యకర్తలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్యను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్యకు సొసైటీ బ్యాంకు చైర్మన్ తో పాటు మార్కెట్ యార్డు డైరెక్టర్ గా పదవులు కేటాయించడంపై బలిజ సేవా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు పదవులను కట్టబెట్టిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి బాల ఈశ్వరయ్య కృతజ్ఞతలు తెలుపుతూ.. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్1): మండలం లోని అన్ని గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలలలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్బంగా చెన్నారెడ్డిపల్లి గ్రామం లో గల అంగన్వాడీ కేంద్రం వద్ద తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లులలకు తల్లి పాల వల్ల బిడ్డలకు ఎంతో శ్రేయష్కరం అని బిడ్డ ఆరోగ్యానికి కూడా మంచిది అని ఎన్నో పోషకాలు తల్లి పాలలో ఉన్నాయని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు పోషక ఆహారం తప్పని సరి అని పోషకాలు లభించే ఆకు కూరలు, తృణ ధాన్యలు, పాలు గుడ్లు ద్వారా మంచి పోషకారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పోలీస్ ఫలితాలలో మెరిసిన తుమ్మలచెరువు విద్యార్థి



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్1): మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన సయ్యద్ మాబు శుక్రవారం విడుదల చేసిన పోలీసు రిక్రూట్ మెంట్ ఫలితాలలో ప్రకాశంజిల్లా అయిదవ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

# ఒకే కుటుంబంలో ఇద్దరికి కానిస్టేబుల్ ఉద్యోగాలు



అగ్నిన్యూస్,కంభం(ఆగస్ట్1): పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ఫలితాల్లో కంభం మండలం హజరత్ గూడెనికి చెందిన చెందిన ఇద్దరూ సోదరులు సత్తా చాటారు. సిరిగిరి వెంకటేశ్వర్లు, సిరిగిరి సీతమ్మ ల కుమారులు సిరిగిరి బాలకృష్ణ , సిరిగిరి అనిల్ కుమార్ ఈ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఒకే కుటుంబంలో, అదీ ఇద్దరూ సోదరులకు పోలీస్ జాబ్స్ 2 రావడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లి విరిసింది.






# రాష్ట్రీయ గౌరవ పురస్కారానికి ఎంపికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్1):రెండు తెలుగు రాష్ట్రాల్లో షేక్ మహబూబ్ వలి ఒక్కరు మాత్రమే ఎంపికయ్యారు. ఈ అవార్డును వై ఎస్ ఎస్ ఫౌండేషన్ ద్వారా ఇవ్వబడే ప్రధాన దేశభక్తి పురస్కారాలలో ఇది ఒకటి.ఈ అవార్డు భారతదేశం అంతట విద్యావేత్తలకు సామాజిక కార్యకర్తలకు, యువ నాయకులకు ప్రజాసేవనిపులకు సత్కరించే లక్ష్యంతో వైఎస్ఎస్ ఫౌండేషన్ సత్కరిస్తుంది.ఇది ప్రతి సంవత్సరం ఆగస్టు 15 లేదా జనవరి 26న న్యూఢిల్లీలో రిటైర్డ్ ఆర్మీ అధికారుల నేతృత్వంలో జరుగుతుంది.భారతదేశం అంతటా 100 మందికి సభ్యులకు మాత్రమే ఈ అవార్డును ప్రధానం చేస్తారు.షేక్ మహబూబ్ వలి కి ఈ అవార్డు ఎంపిక చేసినందుకు వైఎస్ఎస్ ఫౌండేషన్ వారికి కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపినారు.షేక్ మహబూబ్ వలి కి అనేక రంగాలలో అవార్డులు,సర్టిఫికెట్లు, మరియు మెడల్స్ లభించాయి.అవి బుక్స్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్,వరల్డ్ రికార్డ్ అచీవ్మెంట్ సర్టిఫికెట్,యు ఎస్ ఏ బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డ్,ఇంటర్నేషనల్ ఎచివర్స్ అవార్డు ,గ్లోబల్ ఎచివర్స్ అవార్డు,ఇంటర్నేషనల్ ఎక్సైన్స్ అవార్డు,ఇండియన్ ఎక్సైన్స్ అవార్డ్,నవభారత్ సేవా రత్న అవార్డు,భారత్ ప్రతిభ సన్మాన పురస్కార్,సమాజ్ సేవి ఆదర్శ రత్న పురస్కార్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు,గ్లోబల్ ఎక్సీవర్సెస్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్,రాష్ట్రీయ ప్రేరణ అవార్డు, స్వామి వివేకానంద ఆదర్శ రత్న అవార్డు,స్వామి వివేకానంద ప్రేరణ సన్మాన్,భారత్ స్వాభిమాన్ పురస్కార్,ఐకాన్ ఆఫ్ఇండియా అవార్డు,వందేమాతరం నేషనల్ ఓనర్ అవార్డు,సత్యమేవ జయతే నేషనల్ హానర్ అవార్డు,రవీంద్రనాథ్ ఠాగూర్ పురస్కార్,వెజినరీ లెజెండ్రీ అవార్డు,చాణిక్య నేషనల్ లీడర్షిప్ అవార్డు,ఛత్రపతి శివాజీ మహారాజ్ బ్రవారి అవార్డు ,రిలీజన్ ఆఫ్ హెూమ్ మినిస్టర్ అవార్డు,భారతీయ గౌరవ సన్మాన పురస్కార్, భారతీయ కమల్ పురస్కార్,వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ సర్టిఫికెట్షేక్ మహబూబ్ వలి కి రెండు డాక్టరేట్ అవార్డులు వివిధ రంగాల ద్వారా గౌరవించబడ్డారు.



# పెన్షన్లు పంపిణీ చేసిన నక్క శీను, తోకల ఎల్లయ్య

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఆగస్ట్1):భర్తలు చనిపోయిన వితంతువుల ఇబ్బందులు తెలుసుకొన్న ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గూడూర్ ఎరీక్షన్ బాబు ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి తెలియజేసి వారిని గుర్తించి ఎన్నో పింఛన్లు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మంజూరు చేశారు. కొత్తగా పెన్షన్ లు మంజూరైన పెద్దారవీడు మండలం తంగిరాలపల్లి పంచాయతీ తమ్మడపల్లె గ్రామంలో ఆరు నూతన వితంతు పింఛన్లు ఐటీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నక్క శ్రీను బిసి సెల్ మీడియా కోఆర్డినేటర్, గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల ఎల్లయ్య సచివాలయం పిఎస్ రాగాల శివయ్య పంపిణీ చేశారు.


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్థిక సహాయం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్1): పుల్లలచెరువు మండలం కొమరోలు పంచాయితీ నరవతాండ రోడ్డుమీద బాణావత్ తేజానాయక్ అను ఒక చిరువ్యాపారి తన అంగడి యందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ఆ అంగడిలో ఉన్న తన ఇల్లు అగ్ని ప్రమాదానికి గురిఅయినది. తేజానాయక్ తనకున్న చిన్న అంగడి జరుపుకుంటూ చాలాభారంగా జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న. చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు రు.5,000, యం ఈ ఓ పి.ఆంజనేయులు రు. 1,000, బాబుల్ నాయక్ రు.1,000 ఆడిపి నాగయ్య రు. 1000, అన్నంరాజు మురళీకృష్ణ రు.1,000 పబ్బిశెట్టిరవి రు.500 మల్లిపెద్ది రవీంద్రబాబు రు. 500 మొత్తం కలిపి రు. 10,000/- లను అగ్ని ప్రమాద బాధితుడు బాణావత్ తేజానాయక్ కి అందించారు.ఈ సందర్భంగా సభ్యులు యం ఈ ఓ ఆంజనేయులు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవగా భావించి మా సభ్యులు ఈ కార్యక్రమానికి తమ వంతు సహాయాన్ని అందజేశారు.ఇలాంటి కార్యక్రమాలకు చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సభ్యులు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందిస్తారని, స్థానిక స్థానికేతర స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఇలాంటి పేదవారికి తమకు తోచిన సహాయాన్ని అందించవలసిందిగా కోరినారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు, బాబుల్ నాయక్, పబ్బిశెట్టి రవి ,అడిపి నాగయ్య, మల్లిపెద్ది రవీంద్రబాబు,ఎస్ ఎస్ వి ఎస్ కృష్ణ , అన్నమ్రాజు మురళీకృష్ణ,షేక్ మహబూబ్ బాష, జ్యోతి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫలితాలలో రేస్ ఇన్స్టిట్యూట్ విద్యార్థుల ప్రతిభ




అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్1):ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ శుక్రవారం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో పట్టణానికి చెందిన రామానుజన్ అకాడమీ ఆఫ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ సంస్థలో శిక్షణ పొందిన 24 మంది కానిస్టేబుల్గా ఎన్నికైనట్లు రేస్ కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారులు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని, డైరెక్టర్ బత్తుల లక్ష్మీనారాయణ తెలిపారు. రేస్ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందిన విద్యార్థులలో 11 మంది సివిల్ కానిస్టేబుల్స్ గా ఎంపికైనట్లు సంస్థ నిర్వహకులు తెలిపారు.రేస్ సంస్థలో శిక్షణ తీసుకున్న విద్యార్థులలో దిలీప్కుమార్ 145 మార్కులు, సురేంద్ర కుమార్ 144 మార్కులు, రాజేష్ 143, షేక్ మహబూబ్ జానీ 142, అనిల్ కుమార్ 141 మార్కులు సాధించినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపికైన విజేతలను అభినందించారు. రేస్ కోచింగ్ సెంటర్ లో అత్యుత్తమ శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, క్రమం తప్పకుండ పరీక్షలు నిర్వహణ వల్ల తాము ఉద్యోగాలు సాధించగలిగామని అభ్యర్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగేశ్వరరావు, శ్రీను, సుబ్బయ్య, నరసయ్య, వెంకట్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



## పోలీస్ కానిస్టేబుల్స్ ఉద్యోగాలకు ఎంపికైన నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు




| గడ్డం నాగలక్ష్మి | గాయం బాబుల్ రెడ్డి |
|---|---|
| రోల్ నంబర్ | రోల్ నంబర్ |
| 4228246 | 4025734 |

అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్1):ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారు శుక్రవారం విడుదల చేసిన కానిస్టేబుల్స్ ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణం లోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ( నైస్ ) నందు శిక్షణ పొందిన గడ్డం నాగలక్ష్మి రోల్ నంబర్ 4228246, గాయం బాబుల్ రెడ్డి రోల్ నంబర్ : 4025733 లు సివిల్ కేటగిరీలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కాశిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు కు ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారక బ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్ర రెడ్డి, వీరభద్రారెడ్డి, రమణారెడ్డి, రాజశేఖర్ అభినందనలు తెలిపారు.



## కోర్టు దావా లో ఉన్న ఇంటిని ఖాళీ చేయాలని గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు

- స్వయానా మరిదే మోసగించిన వైనం
- వైశ్య కుల సంఘాల పెద్దల తో చెప్పుకొని బోరున విలపించిన మహిళ

అగ్ని న్యూస్, గిద్దలూరు (ఆగష్టు 01):గిద్దలూరు పట్టణంలోని గణేష్ నగర్ లో పరుచూరి రాములు-అమృతవల్లి దంపతులు నివాసం ఉంటున్నారు. రాములు లెక్చరర్ గా పని చేస్తూ చనిపోయారు. ఈయన బతికి ఉన్నప్పుడే ఓ ఇంటిని కట్టించుకున్నారు. ( ఇంటి నెంబరు 8- 12- 130 ). ఆ ఇంటిలోనే అమృతవల్లి ఉంటున్నారు . రాములు చనిపోవడంతో అమృతవల్లి ఇంటిపై ఆమె మరిది లక్ష్మీనారాయణ (ప్రొద్దుటూరు మండలం, కల్లూరు గ్రామం) కన్ను పడింది. ఎలాగైనా ఆ ఇంటిని దక్కించుకోవాలని అనుకున్నాడు. అమృతవల్లి కి మాయమాటలు చెప్పి వేరే ఆస్తి అమ్ముతున్నానని నమ్మపెట్టి ఆమెతో తన పేరుపై ఇంటిని రాయించుకున్నాడు. ఈ విషయం ఆమెకు తెలియదు. కొంతకాలం గడిచిన తర్వాత గిద్దలూరు కోర్టు నుంచి అమృతవల్లికి నోటీసు వచ్చింది. ఆ నోటీసు సారాంశం ఏమిటంటే ఆమె ఉంటున్న ఇంటికి బాడుగ చెల్లించలేదని మరిది లక్ష్మీనారాయణ ఆమెకు పంపించిన నోటీసు. దీంతో ఆమె జరిగిన మోసాన్ని గ్రహించి ... తనకు తెలియజేయకుండా మోసపూరితంగా చేయించుకున్న రిజిస్ట్రేషన్ పై గిద్దలూరు కోర్టును ఆశ్రయించారు.దీనిపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా (ఓ ఎస్ నెంబర్: 67/2025) వేశారు. దీనిపై స్టేటస్‌కో కూడా ఉంది. ప్రస్తుతం కోర్టులో కేసు జరుగుతుంది. ఇదిలా ఉంటే లక్ష్మీనారాయణ ఆ ఇంటిని అమ్ముతానంటూ కొంతమందిని ఆశ్రయించాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు అమృతవల్లినీ బెదిరిస్తూ ఆమె ఉంటున్న ఇంటిని ఖాళీ చేయాలని ఆమెను మానసికంగా వేధిస్తున్నారు. ఈ విషయాన్ని వైశ్య కుల పెద్దల దృష్టికి ఆమె తీసుకెళ్లారు. వారుసమస్యను పరిష్కరించకుండా ముఖం చాటేశారు. దీంతో ఆమె స్థానిక పోలీసులకు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని అంటున్నారు. తనకు న్యాయం జరగకుంటే ధర్నా చేస్తానని కన్నీటి పర్యంతం అవుతున్నారు. న్యాయం చేయాలని వేడుకుంటుంది.




# దరిమడుగు లో పించన్ పంపిణీ చేసిన జవ్వాజి




అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్1): మండలంలోని దరిమడుగు గ్రామంలో మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో మార్కాపురం మండల క్లస్టర్ ఇంచార్జి జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యములో నూతన స్పౌజ్ పింఛన్ లను పంపిణి చేయడం జరిగింది.సచివాలయం వద్ద దరిమడుగు, ఇడుపుర్, రాజుపాలెం గ్రామాల వారికి నూతనంగా 10 మంది బత్తుల గంగమ్మ ,బత్తుల నాగమ్మ , జానపాటి కాశీరాములు, తురక రవణమ్మ, కొండేటి ఎసమ్మ, పోటు కాశమ్మ, పోటు రవణమ్మ, సాగనబోయిన ఎల్లమ్మ, తాండ్ర వెంకటమ్మ, మురికిపూడి నాగమ్మలకి స్పౌజ్ పింఛన్ అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామ టి.డి.పి అధ్యక్షుడు జవ్వాజి వెంకట రామానుజుల రెడ్డి, పంచాయతీ సెక్రటరీ లు సుధారాణి  విజయలక్ష్మి లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పించన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్ హర్షిత బాబి



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 01):  పట్టణం లోని 16 వార్డు పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను 16 వార్డు కౌన్సిలర్దారి వేముల హర్షిత బాబి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో16 వార్డు ఇంచార్జ్ చల్లగాలి విద్యాసాగర్, సచివాలయ అడ్మిన్ సెక్రెటరీ మహాలక్ష్మి, వెల్ఫేర్ సెక్రెటరీ అర్షియా, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth


# తల్లిపాలు అమృతం తో సమానం



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 01) : పట్టణం లోని జవహర్ నగర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. సూపర్వైజర్ బుజ్జి, తల్లులకు మొదటి టీకా తల్లిపాలు అని, తల్లి పాలలో వ్యాధి నిరోధకశక్తి ఉంటుందని వివరించారు. తల్లి పాల వలన ఉపయోగాలను తెలియ జేయుట జరిగింది. తల్లిపాలు ఉండగా డబ్బాపాలు దండగ అని తల్లులతో ర్యాలీనిర్వహించారు.అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు,గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలి

**మొదటి పేజి తరువాయి ...**

ప్రదర్శన క్షేత్రాలు,రైతు శిక్షణ కార్యక్రమాలు విజ్ఞాన యాత్రలు మొదలగునవి ఆత్మ సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు రైతులకు తెలిపారు.ప్రకృతి వ్యవసాయం ఎల్1 మేరీ మణి మాట్లాడుతూ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ నవధాన్యాల సాగు వాటి ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు. విత్తన గుళికలు తయారీ  విధానాన్ని రైతులకు డెమో చేసి చూపించారు. బీజామృతం తయారీ విధానం, విత్తన శుద్ధి చేసి రైతులకు చూపించారు. ఎల్2 వెంకట్ నారాయణ రెడ్డి ప్రకృతి వ్యవసాయంలో వాడే దశపర్ని కషాయం, అజ్ఞాస్త్రం, బ్రహ్మాస్త్రం, వేప గింజల కషాయం, పుల్లటి మజ్జిగ మొదలగు కషాయాలు రైతులకు చూపించి వాటి తయారీ విధానాన్ని తెలియజేశారు ఏ ఈ ఓ దేవేంద్ర గౌడ్ విత్తన శుద్ధి పద్ధతిని డెమో చేసి చూపించారు. విత్తనానికి మొదటగా శిలీంద్రనాసిని,తదుపరి పురుగుమందు తదుపరి రైజోబియం వాడి కంది విత్తనాలను విత్తన శుద్ధి చేసుకుని ప్రధాన పొలంలో  విత్తుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, తర్లుపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)